సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
శనివారం 16 మే 2026

## నారా లోకేష్ తో...
## లోకేష్ యువ దలం అధినేత "పచ్చ" భేటీ.



**గోరంట్ల మే 15 సీమ వార్త.**


ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా నారా లోకేష్ టీం సభ్యులు,యువదళం అధ్యక్షుడు పచ్చా అశోక్ అందరూ కలసి సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు కు శంకుస్థాపన కార్యక్రమాని కి తగిన ఏర్పాట్లు పర్యవేక్షణ చేయడం జరిగింది ముఖ్యమంత్రిమాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ , నారా లోకేష్ రెండు రోజుల పర్యటన ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అశోక్ ధన్యవాదాలు.

# సీమ నేలలో... దేశ రక్షణ జెట్‌లు!

- పుట్టపర్తిలో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ.
- అడ్వాన్స్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు శంకుస్థాపన.
- దేశానికి రోల్ మోడల్ గా ఏపి.
- దేశ రక్షణ విషయంలో ఇతరులపై ఆధారపడలేం.
- ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి భారత రక్షణ శక్తి తెలిసింది
- ఏపీ.సి ఏ.ప్రాజెక్టుతో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యసాధనలో ఏపి.కీలకపాత్ర పోషిస్తుంది
- నాగాయలంకలో క్షిపణి శక్తి, పుట్టపర్తిలో రక్షణశక్తి
- కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్
- పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, క్యాబినెట్ మంత్రులు ఎమ్మెల్యేలు.






**(పుట్టపర్తి ----- సీమవార్త ):**

పుట్టపర్తి లాంటి ఓ విశిష్ట ఆధ్యాత్మిక కేంద్రంలో ఏర్పాటు అవుతున్న ఈ ప్రాజెక్టు ఏపీ సహా దేశ రక్షణ చరిత్రలో ఓ చారిత్రాత్మక అధ్యాయాన్ని జోడించబోతోంది .టెక్నాలజీ, అభివృద్ధి గురించి ఆలోచించే దార్శనిక నేత చంద్రబాబు తో సహకారంతో దేశరక్షణ రంగానికి సంబంధించి మరో గట్టి పునాదిని ఇక్కడ వేయడం జరిగిందని దేశ రక్షణ శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు తో కలసి శుక్రవారం పుట్టపర్తిలో డీఆర్ డి ఓ.అనుసంధానమైన ఏ ఎం సి ఏ.ప్రాజెక్ట్ పనులకు భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు క్వాంటం సహా ఆధునిక టెక్నాలజీలను ఏపీకి తీసుకువచ్చారు.గూగుల్ లాంటి ఐటీ దిగ్గజ కంపెనీలు ఏపీని ఎంచుకున్నాయని ప్రశంసించారు.ఏపీ అంటే అడ్వాన్స్ ప్రదేశ్. దేశానికి ఓ రోల్ మోడల్ గా ఏపీ మారిందన్నారు. వ్యూహాత్మక రక్షణ ప్రాజెక్టులో నాలుగు డిఫెన్సు కంపెనీలకు కూడా శంకుస్థాపన జరిగాయి. కర్నూలు డ్రోన్ సిటీలో 8 కంపెనీలకు కూడా శంకుస్థాపన చేశామని అన్నారు. దేశభద్రత విషయంలో ఇతర దేశాలపై ఆధారపడలేం. అందుకే ఆత్మనిర్భరత అనేది ఓ కీలకమైన అంశం అని స్పష్టం చేశారు. ఇప్పుడు 5 తరం స్టెల్త్ యుద్ధ విమానం తయారు చేసేందుకు అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ను తయారు చేస్తోందని వివరించారు. రూ.1500 కోట్ల పెట్టుబడితో భవిష్యత్ లో యుద్ధానికి అవసరమైన ఆధునిక వ్యవస్థలు - మిగతా3లో



# కౌమార దశ శరీర మార్పులపై మార్గదర్శకాలు ఉండాలి.

.... రాజీవ్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసం కార్యక్రమాలు.

.... ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు.

గోరంట్ల మే 15 సీమ వార్త.



గోరంట్ల పట్టణం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కిశోర వికాసం కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మే 8వ తేదీ నుండి జూన్ 12 వరకు జరుగుతున్న కిశోర వికాసం సమ్మర్ క్యాంప్ లో భాగంగా శుక్రవారం గోరంట్ల 3 సచివాలయం పరిధి లోని కిశోర బాలికలకు రాజీవ్ కాలనీ అంగన్వాడీ కేంద్రం లో కిశోర వికాసం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఈరోజు అంశం అయిన లైంగికంగా సంక్రమించే వ్యాధులు , ప్రత్యుత్పత్తి వ్యవస్థ వ్యాధుల పైన బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి బాలికల తో మాట్లాడుతూ కౌమార దశలో శరీరం అనేక మార్పులకు లోనవుతుంది.ఈ వయస్సు లోనే తల్లి దండ్రుల నుండి , ఉపాధ్యాయుల నుండి,సమాజం నుండి మార్గదర్శనం,సహకారం అవసరం.ఈ దశలో బాలికలు తమంతట తామే సమస్యలను పరిష్కరించుకోవలసిన అవసరం కూడా ఏర్పడుతుంది.బాల్య వివాహాల వలన గర్భధారణ ,వరుసగా ప్రసవాల వలన తల్లికి బిడ్డకు చాలా ప్రమాదం. బాల్య వివాహాల వలన బాలికల ప్రాథమిక హక్కులైన ఆరోగ్యం,పోషణ,విద్య, హింస వేధింపుల నుండి రక్షణ వంటి అనేక హక్కులు కోల్పోతున్నారు.అందుకే బాలికలు బాల్య వివాహాల ను వ్యతిరేకించాలి. తల్లి దండ్రులకు నమ్మకం కలిగించేలా బాగా చదువుకోవాలి.ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని తమ సంతోష కరమైన ,ఆరోగ్యకరమైన ,ఉన్నత భవిష్యత్ జీవితానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మనోహరమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

## బడి టైంలో బాల్య వివాహం అనర్థం.

..... చుండూరు వాండ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసం ప్రోగ్రాం.

గోరంట్ల మే 14 సీమ వార్త



సోమశీదే పల్లి ప్రాజెక్టు సీడీపీఓ శాంత లక్ష్మి ఆదేశాల మేరకు గోరంట్ల మండలం బుదిలి సెక్టార్ చుండురు వాండ్ల పల్లి అంగన్వాడీ కేంద్రం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలకు వారి తల్లిదండ్రుల కు మొబైల్ వాడటం వలన జరిగే అనర్థల గురించి,,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి ,బడి కి వెళ్ళి చదువుకునే వయసులో బాల్య వివాహం చేసుకోవటం వలన తల్లి బిడ్డ ఆరోగ్యం బాగుండదు అని,,వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలి అని, ్రాశీంఎశీ చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 11 నుంచి 18 సంవత్సరాల పిల్లలు, వారి తల్లిదండ్రులు, లబ్ధిదారులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# లోకేష్ పర్యటన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

....స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

....రాయలసీమలో తన ప్రత్యేక మార్క్ చూపించిన నారా లోకేష్.

....ఆర్డిటి సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామన్న నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు





ధర్మవరం మే 15 సీమ వార్త.

తెలుగుదేశంపార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నికై మొట్టమొదటిసారిగా ధర్మవరం నియోజకవర్గానికి నిన్నటి రోజున విచ్చేసిన రాష్ట్ర విద్య, ఐటి శాఖ మాత్యులు నారా లోకేష్ బత్తలపల్లి లోగల ఆర్డిటి హాస్పిటల్ సందర్శన కోసం విచ్చేసిన సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో నియోజకవర్గ ప్రజలు,తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి నారా లోకేష్ కి ఘనంగా స్వాగతం పలకడం కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలిరావడం ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీకి ఎంత బలమైన పునాదులు ఉన్నాయో నారా లోకేష్ పర్యటన ద్వారా స్పష్టమైందని తెలుగుదేశంపార్టీ నాయకులు అన్నారు. గత 40 ఏళ్లుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థ పేద ప్రజలకు ఉచితంగా విద్య,వైద్యం గృహ నిర్మాణంలో కొన్ని లక్షల మందికి తమ సేవలను అందజేసిందని దురదృష్టవశాత్తు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఎ రెన్యువల్ చేయకపోవడంతో ఆర్డిటి సంస్థ సేవలు ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో మాజీ మంత్రివర్యులు పరిటాల సునీతమ్మ మరియు ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలంతా కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోను, నారా లోకేష్ తోను ఆర్డిటి సేవా సంస్థ చేస్తున్న సేవలను తెలియజేసి మా జిల్లా పేద ప్రజల వరప్రదాయని ఆర్టిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఎ రెన్యువల్ చేయించాలని విజ్ఞప్తి చేయగా,తక్షణమే స్పందించిన చంద్రబాబు,లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఎ అనుమతి మంజూరు చేయించారని అందుకు కృషిచేసిన చంద్రబాబుకి, పవన్ కళ్యాణ్ కి, నారా లోకేష్ కి జిల్లా ప్రజా తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు కియా లాంటి భారీ పరిశ్రమను తెప్పించిన చంద్రబాబునాయుడు ఇప్పుడు మళ్లీ యుద్ధ విమానాల తయారీ పరిశ్రమను తెప్పించి ఉమ్మడి అనంతపురం జిల్లాపై తనకున్న ప్రేమను మరొకసారి చాటుకున్నారని, అందుకుగాను చంద్రబాబు నాయుడుకి నారా లోకేష్ కి కేంద్ర ప్రభుత్వానికి ధర్మవరం నియోజకవర్గ ప్రజల తరపున, తెలుగుదేశంపార్టీ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## గోరంట్లలో ఈనెల 25 నుంచి...

## జూట్ బ్యాగుల తయారీ పై ఉచిత శిక్షణ.

.... దరఖాస్తు చేసుకోండి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్వాహకులు, విజయలక్ష్మి.

.... నిరుద్యోగ మహిళలు 9705 091727, 9391486 269, 8008 760 440 నంబర్లకు సంప్రదించండి.

గోరంట్ల మే 15 సీమ వార్త.



మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో శ్రీ సత్యసాయి సేవా సమితి, గోరంట్ల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ" వారి జూట్ బ్యాగుల తయారీ ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు సత్య సాయి జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటన విడుదల చేస్తూ ఈ శిక్షణ ద్వారా గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కలిగి, ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విజయలక్ష్మి తెలిపారు. ఈనెల 26 నుంచి 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల లోపు గల నిరుద్యోగ మహిళలు అర్హులని ఈనెల 25 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభించ బడతాయని శ్రీ సత్యసాయి సేవాదళ్ జిల్లా కోఆర్డినేటర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వివాహకురాలు విజయలక్ష్మి తెలిపారు. గోరంట్ల పట్టణంలోని వినాయకుని గుడి వెనుక ప్రాంతంలోని శ్రీ సత్య సాయి సేవాసదనం మందిరంలో ఈ శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.ఆసక్తి ఉన్న నిరుద్యోగ మహిళలు మరిన్ని వివరాలకై 9705091727, 9391486269 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# హామీలు అమలు చేయక

# ప్రజలను మోసగించడం చంద్రబాబు నైజం

- ఏనాడు పూర్తిస్థాయిలో హామీలు అమలు చేసిన దాఖలాలు లేవు

- నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప

మడకశిర మే 15 సీమ వార్త




అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసగించడం చంద్రబాబు నైజం అని నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి చంద్రబాబు రెండేళ్లు కావస్తున్న నేటికీ సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా నిరుద్యోగ భృతి ఆడబిడ్డ నిధి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ అమలు అమలకు నోచుకోలేదన్నారు. ఇది ముమ్మాటికి ప్రజలను మోసగించడం కాదా అని సూటిగా ప్రశ్నించారు. హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ భయపెడుతున్నారని ఆరోపించారు. రైతులు చెమటూర్చి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించక రైతులను నష్టాలు పాలు చేస్తున్నారని విమర్శించారు. పండించిన పంటలను విధి లేని పరిస్థితుల్లో రైతులు దళారులకు అమ్ముకొని చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. చంద్రబాబు రెండేళ్ల పాలనలో సంక్షేమ అభివృద్ధిని విస్మరించి కేవలం వైఎస్ఆర్సిపి నాయకులపై అక్రమ కేసులు దౌర్జన్యాలు దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి అభివృద్ధి సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టాలని తెలిపారు.

ఈ మీడియా సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్ ఇ సి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, మండల కన్వీనర్ శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓం కుమార్, పంచాయతీ రాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి ఎస్ సి సెల్ రాష్ట్ర కార్యదర్శి తిపే స్వామి ఎంపీ టి సి జయ రామ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు

## వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం నిరసన

లేపాక్షి సిమ్ వార్త మే 15:



దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పెరిగిన డీజిల్ పెట్రోలు ధరలను వ్యతిరేకిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నిరసన తెలిపారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పి. నరసింహప్ప మాట్లా డుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్రోలు మూడు రూపాయల 29 పైసలు డీజిల్ మూడు రూపాయల 14 పైసలు ఈ విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డీజిల్ పెట్రోలు భారీ ఎత్తున పెంచి రవాణా రంగంపై ముఖ్యంగా ఆటో మినీ ఆటో క్లబ్ గూడ్స్ ఈ వాహనా లపై లక్షల మంది కార్మికులు రోజువారి వాహనాలను నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. వీరందరికీ ఉపాధి దెబ్బతినే విధంగా అదేవిధంగా ప్రజల పైన మోపే విధంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభు త్వాలు పెంచిన పెట్రోలు డీజిల్ ధరలను ఉపసంభరిం చుకోవాలని, లేనిప క్షంలో రాబోయే కాలంలో తీవ్రమైన పోరాటాలు నడపా లసి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఆటోకు తాడు కట్టి తాడుతో ఆటోను లాగుతూ నిరసన తెలియజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు షేక్ష వలి, నారాయణ ,హరి, కిష్టప్ప, మంజు, నాగరాజు, శంకర, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతాను కృషి చేయండి.





పెనుకొండ మే 15 సీమ వార్త.

బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పిపిఎన్ మాధవ్ ఆ పార్టీ నాయకులకు సూచించారు. శుక్రవారం పుట్టపర్తి సమీపంలోని అడ్వాన్స్ మీడియం కంబాట్ డిఫెన్స్ ప్రాజెక్ట్ శంకుస్థాపనలో భాగంగా ఆయన పుట్టపర్తికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా బిజెపి అధ్యక్షుడు జివిం శేఖర్ ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు, త్రిపుర రిసార్ట్ అధినేత డాక్టర్ గోపీనాథ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బిజెపి పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. అలాగే పలు అంశాలపై పార్టీ నాయకులు వివరించారు. పార్టీ ప్రశిక్షణ తరగతులపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో గుడిసె దేవానంద్ ,మమత, ముత్యాలమ్మ తదితర బిజేపి నాయకులు ఉన్నారు.

# బాలికల బాహుబలి

# భవిష్యత్తు కిశోర వికాసంతోనే...

తనకల్లు మే 15సీమ వార్త న్యూస్.....



తనకల్లు మండలపరిదిలోని గేమే నాయక్ తాండ గ్రామంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి సెలవుల్లో గ్రామంలో ఉన్న కిషోరి వికాసం 2026 ఈ వేసవి సెలవుల్లో కిషోరి వికాసం సమ్మర్ క్యాలెండర్ 2026 ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కిషోరి బాలికల ఆత్మవిశ్వాసాన్ని నింపడం వారి హక్కుల పట్ల అవగాహన కల్పించడం వివిధ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం బాలికల సాధికారత-మనందరి బాధ్యత అని నినాదంతో పుట్టపర్తి జిల్లా కలెక్టర్ ,జిల్లా మెజిస్ట్రేట్ వారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు రూపొందించబడ్డాయని కమ్యూనిటీ ఆర్గనైజర్ డి నారాయణస్వామి తెలపడం జరిగింది. ఈరోజు సెషన్ 5 లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం SRH మరియు HIV ఈ సెషన్ గ్రామ ఏఎన్ఎం కవిత మాట్లాడుతూ ఈ క్రింది విషయాలపై కిషోర్ బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది

1. లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యము SRH మరియు HIV
2. వ్యక్తిగత పరిశుభ్రత
3. ఆరోగ్యమైన జీవనిధానాన్ని
4. మంచి ఆహారం అలవాట్లు
5. యవ్వన దశలో వచ్చే శారీరిక మార్పులు
6. సంస్కారం మరియు గౌరవించు విధానము గురించి
7. చెడు అలవాట్లు పైన
8. ప్రమాదకర ప్రవర్తన గురించి
9. ఆరోగ్యానికి హానికరమైన విషయాలు కు దూరంగా ఎలా ఉండాలి
10. నా భద్రత నా గురించి
11. మంచి స్పర్శ-సిడి స్పర్శ గురించి అవగాహన
12. HIV/AIDS వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమములో జదీ రమణ, అంగన్వాడి టీచర్, ఆదర్శ మహిళ బ్యాంక్ అకౌంట్ హోల్డర్ సరళమ్మ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



సోమందేపల్లి మే 15 సీమ వార్త



మండల కేంద్రంలోని సప్తగిరి కాలనీకి చెందిన గోరంట్ల నాగరాజు కుమారుడు పవన్ ( 35 ) ధర్మవరం నుండి కారులో స్వగ్రామమైన సోమందేపల్లి వస్తుండగా పెనుకొండ సమీపంలోని ఆర్ సీపీ ఎల్ వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. తలకు తీవ్ర గాయాలయ్యాయి. వేగంగా వస్తున్న కారు టైరు పగలడంతో అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా పడింది. స్థానికులు సహాయంతో అంబులెన్స్ లో వెంటనే ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తమై బెంగళూరు కు తరలించగా అక్కడ మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె కలరు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

## పుట్టపర్తిలో ప్రశాంతంగా ముగిసిన కేంద్ర మంత్రి, సీఎం పర్యటన..





పుట్టపర్తి మే15 (సీమవార్త బ్యూరో) :-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ల పుట్టపర్తి పర్యటన ప్రశాంతంగా ముగిసింది. ఈ పర్యటన సందర్భంగా అనంతపురం రేంజ్ డీఐజీ శ్రీ షిమోషి, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ పర్యవేక్షణలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎయిర్‌పోర్ట్ పరిసరాలు, కాన్వాయ్ మార్గాలు, సభా ప్రాంగణం, వీఐపీ మరియు వీవీఐపీ పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించారు. భద్రతా విధుల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడటం జరిగింది.

## సైకిల్ పై వెళ్లి స్ఫూర్తి నింపిన అనంత తెలుగు తమ్ముళ్లు.

.....జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి జి శ్రీధర్ చౌదరి




అనంతపురము,మే15:సీమ వార్త

– పెట్రోల్ డీజిల్ వినియోగం తగ్గించి ఇంధన పొదుపుచేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు నిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు గారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ గారు తన కాన్వాయ్ వాహనాలను సంఖ్యను తగ్గించుకొని పొదుపు మంత్రం పాటిస్తున్నారు. అలాగే నేడు ఏపీలో నో వెహికల్ డే – కేబినెట్ నిర్ణయంతో ప్రతి శుక్రవారం అమలు నేపథ్యంలో సీఎం చంద్రబాబుని మంత్రి నారా లోకేష్ ని ఆదర్శంగా తీసుకున్న అనంతపురం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు ఈరోజు తన వాహనాన్ని పక్కనపెట్టి సైకిల్ పై ప్రభుత్వ ఆసుపత్రి వరకు వెళ్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ గారితో ఆసుపత్రిలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధ్యక్షులు పూల నాగరాజు గారు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి గారు వారితో పాటు మాజీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల మురళి గారు జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కృష్ణ కుమార్ గారు ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సాకే వీరాంజనేయులు గారు మైనార్టీ నాయకులు నౌషద్ తదితరులు సైకిల్ మీద వెళ్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ గారిని అడిగి పలు విషయాలు చర్చించి తెలుసుకున్నారు.

## కూటమి ప్రభుత్వంలో రాయలసీమకు తరలిస్తున్న పరిశ్రమలు

....పుట్టపర్తి లో జరిగే సభకు తరలివస్తున్న నల్లమాడ తెలుగుదేశం నాయకులు.




నల్లమడ మే 15 సీమ వార్త.

పుట్టపర్తిలో యుద్ధ విమాన పరికరాల తయారీ పరిశ్రమ శంకుస్థాపన శుభసందర్భన ఈ సభకు చేసిన కూటమ నాయకులు కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్ ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారు, కూటమి నాయకులు తరలివస్తున్నారు. మండల కన్వీనర్ మైలే శంకర, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో రాయలసీమకు 239 పరిశ్రమలు వచ్చాయని, రాష్ట్ర ప్రజల నిరుద్యోగులకు ఉపాధి పరిశ్రమలు, మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు, రాయలసీమ ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస పోకుండా పరిశ్రమలు వస్తున్నాయని కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని 30 సంవత్సరాలు ప్రజలు ఆశీర్వదించాలని వారు కోరారు.

పాల్గొన్నవారు మండల కన్వీనర్ మైలే శంకర్ ,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, డైరెక్టర్ నాగే నాయక్, పుట్ల రవీంద్ర, గుండ్ర శివారెడ్డి, మైలే శంకర, మంజూ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి,ఎమ్మెస్ వనజ, మధుసూధన్ రెడ్డి,మైలే రామచంద్ర, కే లక్ష్మన్న, ఎం రవికుమార్, వై నరసింహులు, డీలర్లు శంకర, వై నరసింహులు, రమేష్ రెడ్డి, గంగరాజు, రమేష్ నాయుడు, ఆటో యూనియన్ అధ్యక్షులు కేశవులు,వెంకటరమణ నాయుడు,మంజునాథ రెడ్డి, కిరణ్ కుమార్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణతను సాధించండి.

– ఎంఈఓ గోపాల్ నాయక్.

ధర్మవరం మే 15 సీమ వార్త ;



మే 25వ తేదీ నుండి జూన్ 4వ తేదీ వరకు నిర్వహించే పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు అందరూ కూడా చక్కగా చదువుకొని మంచి ఉత్తీర్ణత శాతమును సాధించాలని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 నిమిషముల వరకు నిర్వహిస్తామని తెలిపారు. మీ 25న ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు (గ్రూప్ ఎ,) ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ వన్ కాంపోజిట్ కోర్స్, 26వ తేదీన సెకండ్ లాంగ్వేజ్ హిందీ, మే 28న ఆంగ్లము, మే 29న గణితము, మే 3వ తేదీన ఫిజికల్ సైన్స్, జూన్ 1వ తేదీ బయాలజీ సైన్స్, జూన్ రెండవ తేదీ సాంఘిక శాస్త్రము, జూన్ మూడవ తేదీ ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ 2 కాంపోజిట్ కోర్స్, జూన్ 4వ తేదీ ఓ ఎస్ ఎస్ సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్ టు సబ్జెక్టులు ఉంటాయని తెలిపారు. విద్యార్థులందరూ చక్కగా చదివి సమయానికి పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని తెలిపారు. తదుపరి ఫెయిల్ అయిన విద్యార్థులను ఆయా ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ల పర్యవేక్షణలో సంబంధిత విషయాలు అదనపు తరగతులను నిర్వహిస్తూ చక్కటి ఉత్తీర్ణత శాతమునకు కృషి చేయాలని వారు తెలిపారు.

## సత్యసాయి జిల్లా చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోయే రోజు టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు





మడకశిర మే 15 సీమ వార్త

దేశ రక్షణ రంగంలో కీలకమైన డిఫెన్స్ తయారీ యూనిట్‌కు మడకశిర మండలం, ఆర్. అనంతపురం వద్ద రూ1800 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ రూ 340 కోట్ల వ్యయంతో హెచ్ ఎఫ్ సి ఎల్ కంపెనీలకు భూమిపూజ జరగడం మన జిల్లాకు అపార గౌరవాన్ని తీసుకొచ్చింది అని జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. ఈ గొప్ప ప్రాజెక్టును మన రాష్ట్రానికి తీసుకురావడంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, డిఫెన్స్ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఆత్మనిర్భర్ భారత్” దృష్టికోణం, “మేక్ ఇన్ ఇండియా” సంకల్పం, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, కృషి కీలక పాత్ర పోషించాయి. ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ఆర్డీటీ ఆధ్వర్యంలో కిశోరి వికాసం పై అవగాహన సదస్సు

యాడికి మే 15 ( సీమ వార్త )



యాడికి: యాడికి లోని ఆర్డిటి పాఠశాలలో కిషోరి వికాసం పై బాల బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈరోజు యాడికి మండలం యాడికి గ్రామంలో ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో . కిషోర్ వికాసం గవర్నమెంట్ ప్రోగ్రాం సమ్మర్ సెషన్స్ లో భాగంగా ఈరోజు టీనేజ్ అమ్మాయిలకు, అబ్బాయిలకు లైంగిక పునరుత్పత్తి, ఆరోగ్యం మరియు హెచ్ఐవి ,ఎయిడ్స్ పైన అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో =స్ ఫ్శ్రీ లలిత, అంగన్వాడీ టీచర్ హేమావతి,ఎవ్ విజయలక్ష్మి, అమరావతి పాల్గొనడం జరిగినది.

## ప్రభుత్వ పాఠశాలలోక్రమశిక్షణ క్రీడలకు ప్రాధాన్యం



టి సుండుపల్లి మే 15 సీమ వార్త

సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్ అభివృద్ధికి సహకరించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందం సూచించింది. విద్యార్థుల ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాకీరా బేగం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సిద్ధారెడ్డిగారిపల్లె, పెద్ద మాదిగపల్లె, దిగువ మాదిగపల్లె, తొట్టికాడ మాదిగపల్లె గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతీ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి ఫీజులు లేకుండా విద్య అందిస్తున్నామని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, రెండు జతల యూనిఫామ్‌లు, బూట్లు, బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్ ఉచితంగా అందజేస్తున్నామని వివరించారు. అలాగే ఐఎఫ్ ప్యానల్ ద్వారా ఆధునిక విద్యాబోధన జరుగుతోందని తెలిపారు. పాఠశాలలో ఉన్న విశాలమైన ఆటస్థలంలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, గత విద్యా సంవత్సరంలో తమ పాఠశాల విద్యార్థులు ఢిల్లీ, నాగపూర్‌లలో జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో రాష్ట్ర జట్ల తరపున ప్రాతినిధ్యం వహించారని ప్రధానోపాధ్యాయులు షాకీరా బేగం తెలిపారు. అలాగే పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్, లైబ్రరీ, ప్రత్యేక ల్యాబ్ సౌకర్యాలు ఉన్నాయని ఉపాధ్యాయులు వివరించారు. పాఠశాలలోని సౌకర్యాలు, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు, పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఫోటోలతో ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

## “నిశ్శబ్ద శత్రువు” క్షయవ్యాధి



హిందూపురం మే 15 సీమ వార్త.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిణి డా. ఫైరోజా బేగం ఆదేశాల మేరకు వైద్యధికారిణి డా కిరణ్మయి ఆధ్వర్యంలో టి బి ముక్త్ భారత్ అభియాన్” కార్యక్రమంలో భాగంగా నేడు లక్ష్మీపురం ఆరోగ్య కేంద్రపరిధిలోని శ్రీకశీరపురం వార్డు నందు క్షయ వ్యాధి పై అవగాహనా కార్యక్రమం నిర్వహించి మొబైల్ ఎక్స్ రే మెషిన్ ద్వారా 112 మందికి ఎక్స్ రేలు తీసి టి బి ముక్త్ భారత్ కార్యక్రమం గురించి తెలియజేస్తూ టి బి వ్యాధిని ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్స అందిస్తూ సమాజ భాగస్వామ్యం ద్వారా వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే దీని లక్ష్యమని, రోగనిర్ధారణ తర్వాత నిక్షయ్ పోర్టల్ ద్వారా పర్యవేక్షణ, సమాజ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య కర పౌష్టిక ఆహారం అందిచడం, నిక్షయ్ మిత్రల తోడ్పాటు ద్వారావ్యాధిని అంతం చేయడమే లక్ష్యమని మరియు ఆరోగ్యకర ఆహారం – శుభ్రమైన పరిసరం క్షయరహిత సమాజానికి నాంది అని అందుకే క్షయను జయించి దేశాన్ని రక్షించాలని తెలియజేసాము. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గిరీష్ కుమార్ సహాయ సహకారాలు అందిస్తూ కార్యక్రమాన్ని ప్రోత్సాహించారు మరియు వైద్య సిబ్బంది ముస్తఫా, క్షయనివారణ విభాగం సూపర్వైజర్లు గౌస్ పీర్ రవికుమార్,తోబాటు ఆరోగ్య కార్యకర్తలు పద్మలీల, గౌసియా, తిమ్మాక్క, ఎర్రమ్మ, ఆశాకార్యకర్తలు కల్పన, జబీనా,బీబిజాన్,అనిత, రూపావతి మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## రజక సేవాసమితి ఆర్థిక సహాయం అందజేత

టి సుండుపల్లి, మే 15 సీమ వార్త



మండల పరిధిలోని తిమ్మసముద్రం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉండగా, రజక సేవాసమితి ఎన్నారై కువైట్ సభ్యులు మానవత్వంతో ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన చంద్రకళ -- మోహన్ దంపతుల 11 సంవత్సరాల కుమారుడు ప్రదీప్ అరుదైన ఎముకల వ్యాధితో బాధపడుతున్నాడు. బాలుడికి అత్యవసర చికిత్స అవసరమని, ఇందుకు సుమారు రూ.30 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. ఇప్పటికే ఆర్థికంగా వెనుకబడిన ఆ కుటుంబం చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉండటంతో, ఈ విషయాన్ని రజక సేవాసమితి ఎన్నారై కువైట్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై స్పందించిన రజక సేవాసమితి కమిటీ సభ్యులు, రజక బంధుమిత్రులు కలిసి మానవతా దృక్పథంతో విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి రూ.63,789 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయం బాధిత కుటుంబానికి కొంత ఊరటనిచ్చింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు రజక సేవాసమితి ఎన్నారై కువైట్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుతున్న సేవాసమితి సభ్యులను పలువురు అభినందించారు.

## అనాథ వృద్ధురాలికి అంత్యక్రియలు

యాడికి మే 15 ( సీమ వార్త )



తాడిపత్రి పట్టణంలో ఒంటరిగా నివసిస్తున్న సఫారే నాగరత్న (71) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న యాడికి‘మే ఐ హెల్ప్ యూ’ఫౌండేషన్ సభ్యులు ముందుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. స్వకులసాలి ఏపీ ప్రెసిడెంట్ కమలే నగేష్ సమాచారం మేరకు ఫౌండేషన్ సభ్యు లు చందగాని ధ్రువనారాయణ, సాకరే శంకరప్ప, పల్లా శ్రీరంగ, టి.లక్ష్మీకాంతమ్మ తాడిపత్రికి చేరుకుని హిందూ సంప్రదాయ బద్ధంగా అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. ఫౌండేషన్ సభ్యులు రక్తదానం, పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేయడం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు చేపడు తున్నారు. అనాథలకు దహన సంస్కారాలు నిర్వహిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్న ఫౌండేషన్ సభ్యులను స్థానికులు అభినందిస్తున్నారు.

## మాజీ ఎంపీటీసీ చదివే వెంకటలక్ష్మమ్మ మృతి

నల్లమాడ:మే15 (సీమ వార్త):



మండల కేంద్రానికి చెందిన టిడిపి మాజీ ఎంపిటిసి చదివే వెంకట లక్ష్మమ్మ (70) శుక్రవారం అనారోగ్యముతో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు మూడు రోజుల కిందట పుట్టపర్తి లోని శ్రీ సాయి హాస్పిటల్ కి తీసుకెళ్లి వైద్య సేవలు అందించారు. అనంతరం చికిత్స పొందుతూ పుట్టపర్తి లోని శ్రీ సాయి హాస్పిటల్ లో శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందడంతో మృతి దేహాన్ని నల్లమాడలోని ఆమె స్వగృహానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. 2025 సంవత్సరములో ఆమె భర్త కుళ్లాయప్ప,కుమారుడు శ్రీనివాసులు గుండె పోటుతో చనిపోవడం జరిగిందని అప్పటినుంచి ఆమె అనారోగ్యానికి గురై మనోవేదనతో బాధపడుతూ ఉండేదని తెలిపారు. అంతేకాకుండా టిడిపి పార్టీ ఆవిర్భావం నుండి సీనియర్ కార్యకర్తరాలుగా పనిచేస్తూ పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేశారని ఆమె చేసిన సేవలను గుర్తించి టిడిపి పార్టీ లో ఎంపీటీసీ టిక్కెట్ ఇవ్వడంతో నల్లమాడ కు ఎంపీటీసీ సభ్యురాలుగా ఆమె ఎన్నికైనట్లు తెలిపారు. దీంతో ఆమె మృతి చెందడంతో ఆ కుటుంబమంతా శోక సంద్రంలో మునిగిపోయారు.

# నారా లోకేష్ పర్యటన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

**– ధర్మవరం తెలుగుదేశం పార్టీ నాయకులు.**

**ధర్మవరం మే 15 సీమ వార్త ;**



తెలుగుదేశంపార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికై మొట్టమొదటిసారిగా ధర్మవరం నియోజకవర్గానికి మే 14 వ తేదీన విచ్చేసిన రాష్ట్ర విద్య, ఐటి శాఖ మాత్యులు నారా లోకేష్ బత్తలపల్లి లోగల ఆర్డిటి హాస్పిటల్ సందర్శన కోసం విచ్చేసిన సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో నియోజకవర్గ ప్రజలు,తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి నారా లోకేష్ కు ఘనంగా స్వాగతం పలకడం కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలిరావడం జరిగింది. ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీకి ఎంత బలమైన పునాదులు ఉన్నాయో నారా లోకేష్ పర్యటన ద్వారా స్పష్టమైందని తెలుగుదేశంపార్టీ నాయకులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గత 40 ఏళ్లుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థ పేద ప్రజలకు ఉచితంగా విద్య,వైద్యం గృహ నిర్మాణంలో కొన్ని లక్షల మందికి తమ సేవలను అందజేసిందని తెలిపారు. దురదృష్టవశాత్తు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఎ రెన్యువల్ చేయకపోవడంతో ఆర్డిటి సంస్థ సేవలు ప్రశ్నార్ధకంగా మారుతున్న తరుణంలో మాజీ మంత్రివర్యులు పరిటాల సునీతమ్మ , ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలంతా కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోను, నారా లోకేష్ తోను ఆర్డిటి సేవా సంస్థ చేస్తున్న సేవలను తెలియజేసి మా జిల్లా పేద ప్రజల వరప్రదాయని అయిన ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఎ రెన్యువల్ చేయించాలని విజ్ఞప్తి చేయగా,తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఎ అనుమతి మంజూరు చేయించారని తెలిపారు. అందుకు కృషిచేసిన చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్ కు, నారా లోకేష్ కు జిల్లా ప్రజల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు కియా లాంటి భారీ పరిశ్రమను తెప్పించిన ఘనత చంద్రబాబునాయుడు దేనని, ఇప్పుడు మళ్లీ పుట్టపర్తి ప్రాంతంలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమను తెప్పించి ఉమ్మడి అనంతపురం జిల్లాపై తనకున్న ప్రేమను మరొకసారి చాటుకున్నారని, అందుకుగాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, నారా లోకేష్ కు, కేంద్ర ప్రభుత్వానికి ధర్మవరం నియోజకవర్గ ప్రజల తరపున, తెలుగుదేశంపార్టీ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూన్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ తెలుగుదేశం నాయకులతో పాటు జూనియర్, వివిధ విభాగాల వార్డ్ ఇన్చార్జులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలలకు శ్రీకారం.

**– ధర్మవరంలో పిఎంఏవై గృహాలు ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్.**

**– ధర్మవరంలో 7 వేల గృహాలు పూర్తి.**

**– లబ్ధిదారులకు గృహ పత్రాలు అందజేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్.**

**– పేదల ఆత్మగౌరవానికి చిరునామాగా పిఎంఏవై గృహాలు.**

**– పేదవాడి సొంతింటి కల నెరవేర్చడం మా ఎన్డీఏ ప్రభుత్వ బాధ్యత.**

**– మంత్రి సత్యకుమార్ యాదవ్.**

**– మోదీ గారి సంకల్పశీ -పేదల సంక్షేమమే ప్రధాని మోదీ పాలనకు అసలైన గుర్తింపు.**

**– ధర్మవరాన్ని అభివృద్ధి, సంక్షేమానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం.**

**– మంత్రి సత్యకుమార్ యాదవ్**

**– గృహం, ఆరోగ్యం, ఆర్థిక భరోసా- ప్రతి కుటుంబానికి అండగా ఎన్డీఏ ప్రభుత్వం.**

**– మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ధర్మవరం, మే 15 సీమ వార్త :**







పేద కుటుంబాల గృహ కలలను సాకారం చేస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి ఆనందాన్ని అందించాలన్న కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పానికి మరో నిలువెత్తు నిదర్శనంగా ధర్మవరం పట్టణంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించబడిన నూతన గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ధర్మవరం పట్టణంలోని సీఎన్బీ ఫంక్షన్ హాల్ సమీపంలోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ పాల్గొని, బెనిఫిషరీ లెడ్ కన్స్ట్రక్షన్ విధానంలో నిర్మించబడిన గృహాలను ప్రారంభించి లబ్ధిదారులకు గృహ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, దేశంలో ప్రతి పేద కుటుంబానికి సురక్షితమైన నివాసం కల్పించాలనే మహత్తర లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ను ప్రవేశపెట్టారని తెలిపారు. ఒక పేదవాడు కూడా సొంత ఇల్లు లేకుండా ఉండకూడదు అనే ఆలోచనతో కోట్లాది కుటుంబాలకు గృహాలను అందిస్తూ కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయానికి కొత్త నిర్వచనం ఇచ్చిందన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో మొత్తం 15,114 గృహాల నిర్మాణ ప్రక్రియ కొనసాగుతుండగా, ఇప్పటికే సుమారు 7 వేల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసినట్లు మంత్రి వెల్లడించారు. గతేదాది భూమిపూజ చేసిన హరినాథ్ గారి గృహం కేవలం ఏడు నెలల్లోనే పూర్తవడం ఆనందదాయకమని, ఇది ఇతర లబ్ధిదారులకు కూడా ఆదర్శంగా నిలవాలని అన్నారు. మిగిలిన లబ్ధిదారులు కూడా గృహ నిర్మాణాలను వేగవంతం చేస్తే ప్రభుత్వం నుండి నిధుల విడుదలలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. ఇంటి కల నెరవేర్చడమే కాకుండా, ప్రజల జీవన వ్యయాన్ని తగ్గించే దిశగా కూడా కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇంటి పైభాగంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లుల భారాన్ని పూర్తిగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ?78 వేల వరకు సబ్సిడీ అందిస్తోందని, అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రత్యేక సహాయం అందిస్తోందని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ధర్మవరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, ఒకవైపు గృహాలు నిర్మిస్తూ మరోవైపు ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. దీనిలో భాగంగా ఈరోజు 49 మంది లబ్ధిదారులకు మొత్తం ?23.44 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గత 23 నెలల కాలంలో మొత్తం 891 మంది బాధితులకు సుమారు ?9.15 కోట్ల ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ప్రజల కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. పేదలకు సొంతింటి సంతోషం, అవసరమైన సమయంలో వైద్య సహాయం, అభివృద్ధి--సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ధర్మవరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

# చిన్నారులలో సృజనాత్మకతను పెంపొందించడానికి వేసవి వినోద వికాస శిక్షణా శిబిరం

**కళ్యాణదుర్గం, మే 15 సీమవార్త**






బాల్యం నుండే విజ్ఞాన వికాసం ద్వారా సృజనాత్మక శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చిన్నారులకు వేసవి వినోద విజ్ఞాన శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు జీవివి జిల్లా అధ్యక్షులు చిత్తప్ప పేర్కొన్నారు. వేసవి శిబిరం ముగింపు సందర్భంగా శుక్రవారం పట్టణములోని నార్త్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర జన విజ్ఞాన వేదిక గౌరవ సలహాదారు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రధానంగా సైన్సు ప్రధాన అంశంతో పనిచేస్తుందని తెలిపారు. సైన్స్ అంటే ఒక ఆలోచన ఒక పరిశోధన అంటూ నిర్వచించారు. శాస్త్రీయ దృక్పథాన్ని వేసవి శిక్షణా శిబిరంలో చిన్నారులకు వివిధ అంశాలు స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, సంగీతం, పేపర్ కటింగ్ లాంటి వాటిలో 15 రోజులపాటు శిక్షణ ఇచ్చి వారిలో సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యంగా పనిచేశారని అన్నారు. సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలనకు జే వి వి విశేష కృషి చేస్తుందని అన్నారు. శాస్త్రీయతను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించేందుకు జన విజ్ఞాన వేదిక అందరిని ఆహ్వాని స్తోందని తెలిపారు. అనంతరం శిక్షణా శిబిరంలో సేవలు అందించిన ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిషోర్ కుమార్, వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగ ప్రసాద్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్, ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ ఆనంద్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, జె వి వి జిల్లా ఉపాధ్యక్షులు రాజన్న, ఏ పి టి ఎఫ్ మండల అధ్యక్షులు కనమ్ రామాంజ నేయులు, యుటిఎఫ్ మండల మాజీ అధ్యక్షులు తిప్పేస్వామి, మంజునాథ, విశ్రాంత ప్రధానోపా ధ్యాయులు భగవాన్ దాస్ , జిల్లా పీడీ అసోసియేషన్ సభ్యులు శివయ్య , సింగర్ లక్ష్మీదేవి, ఎన్జీవో నాయకులు సోమశేఖర్, ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, జెవివి జోనల్ అధ్యక్షులు కంబాల తిమ్మారెడ్డి, రీసోర్స్ పర్సన్స్ ప్రశాంత్ పిఎస్ అసిస్టెంట్, మెజీషియన్ టీచర్ ప్రశాంత్, గోవిందప్ప, మాంతేష్, అన్నపూర్ణ, కొల్లప్ప, అనిల్ , రాముడు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉచిత షూటింగ్ బాల్ వేసవి శిక్షణ శిబిరం.

**శ్రీ సత్య సాయి జిల్లా షూటింగ్ బాల్స్ అసోసియేషన్.**

**ధర్మవరం మే 15 సీమ వార్త ;**



గత 2 సంవత్సరాల నుండి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు పట్టణంలోనే ఏకైక షూటింగ్ బాల్ సమ్మర్ క్యాంపు,రెగ్యులర్ ప్రాక్టీస్, నిర్వహించినటువంటి సత్యసాయి జిల్లాకు చెందినటువంటి ఎంతోమంది క్రీడాకారులను జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చు దిద్దుటకు నిరంతరం కృషి చేస్తున్న సత్యసాయి జిల్లా అసోసియేషన్ సెక్రటరీ జింక ఉదయ్ కిరణ్, స్థానిక అసోసియేషన్ అధ్యక్షులు సి. శీను ,కోశాధికారి బి. మోహన్ కోచ్‌లు ,వీరా, మణికంఠ,షేక్షావలి,సీనియర్ క్రీడాకారుల సౌజన్యంతో ఉచితంగా ఉదయం సాయంత్రం ఉచిత షూటింగ్ బాల్స్ శిక్షణ అందిస్తున్నామని, ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని ధర్మవరం పట్టణ ప్రజలు పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని వారు తెలిపారు.

## సత్యసాయి బాబా సమాధిని దర్శించుకున్న కేంద్రరక్షణ మంత్రి, ముఖ్యమంత్రి..

**పుట్టపర్తి మే15 (సీమవార్త బ్యూరో) :-**





భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య సన్నిధి ప్రశాంతి నిలయాన్ని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామమోహన్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హెచ్ఆర్డీ ఒ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లు సందర్శించి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారికి ప్రార్థనలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీలు ఐ.ఎస్.ఎన్. ప్రసాద్, ఐఏఎస్ (విరమణ), మనోహర్ శెట్టి, కర్ణాటక ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి వందితా శర్మ,ప్రముఖ అతిథులకు హృదయపూర్వక స్వాగతం పలికారు.దర్శనం అనంతరం శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీలు శ్రీ రాజ్‌నాథ్ సింగ్ మరియు నారా చంద్రబాబు నాయుడుతో ఆత్మీయంగా సమావేశమై, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి నిస్వార్థ ప్రేమ, మానవసేవ సందేశం స్ఫూర్తిగా ఆరోగ్యం, విద్య, గ్రామీణ సంక్షేమం మరియు ఆధ్యాత్మిక రంగాలలో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపడుతున్న విస్తృత సేవా కార్యక్రమాల గురించి వివరించారు.

## తాడిపత్రి ఖాజీగా సయ్యద్ దాదాబాషా ఖాద్రి నియామకం..



**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు**

**తాడిపత్రి మే 15 సీమ వార్త:** తాడిపత్రి ఖాజీగా సయ్యద్ దాదాబాషా ఖాద్రి ని ప్రభుత్వం నియమించిన సందర్భంగా నూతన ఖాజీ, ఇమామ్‌లు, మైనారిటీ నాయకులు తాడిపత్రి శాసనసభ్యుడు జేసీ అస్మిత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తాడిపత్రి మైనారిటీల సంక్షేమం, మతపరమైన కార్యక్రమాల పర్యవేక్షణ కోసం ఈ నియామకం జరిగిందని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ, మైనారిటీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నూతన ఖాజీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. నూతన ఖాజీ సయ్యద్ దాదాబాషా ఖాద్రి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన ప్రభుత్వానికి, సహకరించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. మైనారిటీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## జూదం ఆడుతూ పట్టుబడిన 11 మందికి కోర్టు శిక్ష




**తాడిపత్రి మే సీమ వార్త:** తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల దాడులు కొనసాగుతున్నాయి. ఇటీవల సజ్జలదిన్నె గ్రామ శివారుల్లో జూదం ఆడుతూ పట్టుబడిన 11 మంది ముద్దాయిలకు తాడిపత్రి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ప్రభావతి శిక్ష విధించారు. న్యాయస్థానం ?3,300 ఫైన్ విధించడంతో పాటు, నిన్న మరియు ఈరోజు రెండు రోజుల పాటు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కోర్టు ప్రాంగణంలో ఉండేలా శిక్ష ఖరారు చేసింది. ఈ సందర్భంగా తాడిపత్రి రూరల్ ఇన్స్పెక్టర్ శివగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఇది ఇతరులకు గుణపాఠంగా ఉండాలని అన్నారు.

# బళ్లారిలో 'శిఖండి' చిత్రోత్సవం!

# స్థానిక కళాకారుల ప్రదర్శనలకు ప్రశంసలు;

**మొదటి రోజే ప్రేక్షకుల నుండి అద్భుత స్పందన.**

**బళ్లారి, మే 15 సీమవార్త:**

బహుభాషా చిత్రం 'శిఖండి' ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా విడుదలైంది; బళ్లారిలో ఈ చిత్రానికి విశేష స్పందన లభించింది. సినిమా విడుదల సందర్భంగా, చిత్ర బృందం నగరంలోని ప్రసిద్ధ కనక దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం బైక్ ర్యాలీ ద్వారా నగరంలోని 'శివ సినిమా' థియేటర్‌కు చేరుకుంది. ఈ సమయంలో, అభిమానులు మరియు ప్రేక్షకులు చిత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. 'పోలో మూవీస్' బ్యానర్‌పై నిర్మితమైన ఈ చిత్రం, మొదటి రోజే మంచి ఆరంభాన్ని సొంతం చేసుకుంది. నగరంలోని 'శివ సినిమా' థియేటర్‌లో భారీ సంఖ్యలో ప్రేక్షకులు ఈ



చిత్రాన్ని వీక్షించి, తమ ప్రశంసలను తెలియజేశారు. ఈ చిత్ర కథాంశం, పోరాట సన్నివేశాలు, భావోద్వేగ అంశాలు మరియు సాంకేతిక నాణ్యత ప్రేక్షకుల దృష్టిని విశేషంగా ఆకర్షించాయి. ముఖ్యంగా మహాభారతంలోని 'శిఖండి' పాత్ర ఆధారంగా రూపొందించిన కథను ప్రేక్షకులు ఎంతగానో మెచ్చుకున్నారు.

చిత్ర నిర్మాత పోల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "బళ్లారితో సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మా చిత్రానికి మంచి స్పందన లభించింది. స్థానిక కళాకారులకు అవకాశం కల్పించినందుకు ప్రజలు మా ప్రయత్నాన్ని అభినందిస్తున్నారు. ఈ ప్రోత్సాహం భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలను అందించడానికి మాకు స్ఫూర్తినిస్తుంది," అని పేర్కొన్నారు.
ఈ చిత్రంలో బళ్లారికి చెందిన 25 మందికి పైగా స్థానిక కళాకారులు నటించారు; తమ ప్రాంతానికి చెందిన కళాకారులను వెండితెరపై చూసి స్థానిక ప్రేక్షకులు ఎంతో గర్వపడ్డారు. ఈ చిత్రంలోని నాలుగు పాటలకు మరియు జగ్గు మాస్టర్ అందించిన కొరియోగ్రఫీ కూడా మంచి స్పందన లభించింది. కన్నడ మరియు తమిళ భాషల్లో విడుదలైన 'శిఖండి' చిత్రం, మొదటి రోజే ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది.

# బళ్ళారి'జీన్స్ పార్క్' భూసేకరణలో

# రైతులకు అన్యాయం: కె.టి. హొన్నూరస్వామి ఆరోపణ

**మార్కెట్ రేటు కు తగిన పరిహారం అందించాలని డిమాండ్**

**బళ్లారి, మే 15 సీమవార్త:**

నగరంలో నిర్మించ తలపెట్టిన ప్రతిపాదిత 'జీన్స్ దుస్తుల తయారీ పార్క్' కోసం జరుగుతున్న భూసేకరణ ప్రక్రియలో రైతులకు అన్యాయం జరుగుతోందని, ఒత్తిళ్లు మరియు బెదిరింపుల ద్వారా భూములను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సంజీవరాయనకోట గ్రామానికి చెందిన రైతు, సామాజిక కార్యకర్త కె.టి. హొన్నూరస్వామి ఆరోపించారు. ఈ విషయమై ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, మించెరి, సంజీవరాయనకోట, ముంద్రగి, హలకుంది తదితర పరిసర గ్రామాల రైతులకు చెందిన భూములను సేకరించే ప్రక్రియ కొనసాగుతోందని ఆయన తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధికి రైతులు వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. అయితే, అధికారులు మరియు మధ్యవర్తులు న్యాయమైన పరిహారం అందించకుండా తమపై ఒత్తిడి తెస్తున్నారని రైతులు ఫిర్యాదు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కుడతిని ప్రాంతంలో జరిగిన భూసేకరణ కేసు విషయంలో, ఎకరాకు సుమారు ?1 కోటి 1 లక్షల పరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించిందని ఆయన గుర్తుచేశారు. అదే తరహాలో, ఈ ప్రాంత రైతులకు కూడా సమానమైన పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కొందరు అధికారులు మరియు మధ్యవర్తులు ఎకరాకు కేవలం ?62 నుండి ?65 లక్షలు మాత్రమే ఇస్తామని చెబుతున్నారని,



అంతేకాకుండా ఆ మొత్తంలోనూ ?2 నుండి ?5 లక్షల వరకు కమీషన్ డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయని ఆయన తెలిపారు.
"ఇప్పుడే అంగీకరించకపోతే, ప్రభుత్వం భూములను ఇంకా తక్కువ ధరకు స్వాధీనం చేసుకుంటుంది; ఆ తర్వాత ఏమీ చేయలేరు" అంటూ రైతులను బెదిరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ బెదిరింపుల కారణంగా రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, కన్నీటి పర్యంతమయ్యే దుస్థితి వారికి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జమీర్ అహ్మద్, నగర ఎమ్మెల్యే భరత్ రెడ్డి మరియు గ్రామీణ ఎమ్మెల్యే నాగేంద్రలు ఈ విషయంలో జోక్యం చేసుకుని, తన నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేకూర్చేందుకు ఒక ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని ఆయన కోరారు. రైతులపై ఎటువంటి ఒత్తిడి తీసుకురాకూడదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన సూచించారు. మధ్యవర్తుల జోక్యాన్ని పూర్తిగా అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతి మరియు కమీషన్ల వసూలు ఆరోపణలపై విచారణ జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.
"రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు. కానీ మా జీవితాలకు ఆధారమైన భూమికి న్యాయమైన ధర మరియు తగిన గౌరవం లభించాలన్నదే మా ప్రధాన డిమాండ్," అని కె.టి. హొన్నూరస్వామి స్పష్టం చేశారు.

# క్షతగాత్రుడైన ఆక్టోపస్ కానిస్టేబుల్ కుటుంబానికి

# రూ. 64 లక్షల బీమా చెక్కు అందజేత

**హైదరాబాద్ :** విధి నిర్వహణలో ప్రమాదానికి గురై కోమా స్థితిలో చికిత్స పొందుతున్న ఆక్టోపస్ కానిస్టేబుల్ జి. రజనీకాంత్ కుటుంబానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పోలీస్ శాలరీ ప్యాకేజీ కింద రూ. 64,00,000/- (అరవై నాలుగు లక్షల రూపాయలు) బీమా పరిహారం మంజూరైంది. బేగంపేటలోని ఆక్టోపస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో.. డిజి ,(ఆపరేషన్స్) డాక్టర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును కానిస్టేబుల్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు అందజేశారు. టి.జి.ఎస్.పి 3వ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ జి. రజనీకాంత్.. జనవరి 8, 2025 నుండి ఆక్టోపస్‌లో డెప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. గతేడాది అక్టోబర్ 2వ తేదీన ఇబ్రహీంపట్నంలోని కమాండో ట్రైనింగ్ సెంటర్‌లో ఆపరేషనల్ విధులు ముగించుకుని తిరిగి వస్తుండగా.. ఉదయం 11.55 గంటల సమయంలో మోటార్ సైకిలిస్ట్ ఢీకొనడంతో రజనీకాంత్ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయమైంది. వెంటనే స్పందించిన సిబ్బంది ఆయన్ను ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. న్యూరో సర్జన్ ఆధ్వర్యంలో రజనీకాంత్‌కు తలకు శస్త్రచికిత్స (స్కల్ ఫ్లాప్ సర్జరీ) జరిగింది. ప్రస్తుతం ఆయన సెమీ అన్ కాన్షియస్ స్టేట్ (పాక్షిక అపస్మారక స్థితి) లో ఉండటంతో, బంజారాహిల్స్‌లోని రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఫిజియోథెరపీ, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై అక్టోబర్ 2వ తేదీ రాత్రి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 573/2025 కింద కేసు నమోదైంది. రజనీకాంత్‌కు మొయినాబాద్ ఎస్‌బీఐ శాఖలో 'పోలీస్ శాలరీ సిల్వర్ ప్యాకేజీ' అకౌంట్ ఉంది. దీనికి ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీతో థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ఒప్పందం ఉంది. కానిస్టేబుల్ పరిస్థితిని గమనించిన ఆక్టోపస్ డీజీ డాక్టర్ అనిల్ కుమార్ .. వెంటనే స్పందించి ఇన్సూరెన్స్ క్లెయిమ్ ప్రక్రియను



వేగవంతం చేయాలని సూచించారు ఆక్టోపస్ ఎస్పీ (అడ్మిన్) ఎం. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో.. బ్రావో స్పాట్ టీమ్ డీఎస్పీ పి. విజయ్ కుమార్, బేగంపేట హెడ్‌క్వార్టర్స్ ఇన్‌స్పెక్టర్ (కమ్యూనికేషన్స్) బి. శ్రీనివాసరావు నిరంతరం బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియ పూర్తి చేశారు. దీనితో ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి రూ. 64 లక్షల క్లెయిమ్ మంజూరైంది. మంజూరైన రూ. 64 లక్షల చెక్కును డీజీ డాక్టర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా రజనీకాంత్ తండ్రి కొమరయ్య, తల్లి నాగమణి, సోదరుడు నరేష్, సోదరి శిరీషలకు అందజేశారు. విపత్కర పరిస్థితుల్లో పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు ఇంతలా అండగా నిలవడంపై కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ఎస్‌బీఐ పోలీస్ శాలరీ ప్యాకేజీ ద్వారా లభించే బీమా సౌకర్యాలు, భద్రతపై సిబ్బంది అంతా అవగాహన కలిగి ఉండాలని, ఈ ప్యాకేజీ సిబ్బంది కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్టోపస్ ఎస్పీ (అడ్మిన్) ఎం. వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) బి. రఘునందన్ రావు, ట్రైనింగ్ కన్సల్టెంట్ కల్నల్ భరత్ ప్రసాద్, డీఎస్పీలు, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు నరేందర్ చౌదరి, నందన్, ఆనంద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాజన్న సిరిసిల్ల :** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం.విద్యార్థులందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. లైబ్రరీ లో చదివి ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు.పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పుస్తక ప్రదర్శన, మానసిక ఉల్లాసానికి అందుబాటులో ఉంచిన వివిధ ఆటల పరికరాలను పరిశీలించి..విద్యార్థులు ఈ పుస్తకాలు,ఆటల పరికరాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు.

## వైభవంగా శ్రీ చౌడేశ్వరి అమ్మవారి పంచజ్యోతి ఉత్సవం. హారతి ఉత్సవం

**. అమరాపురం మే 15. సీమవార్త**

మండల పరిధిలో తమ్మడేపల్లి పంచాయితీ దేవగానపల్లి లో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మ వారి పంచ జ్యోతి ఉత్సవం వైభవంగా శ్రీ చౌడేశ్వరీ దేవి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. తెల్లవారుజాము నుండి శ్రీ చౌడేశ్వరి దేవికి అభిషేకం, వివిధ రకాల పూజలు అర్చకులు బాలాజీ స్వామి నిర్వహించారు. మహిళలు హారతులను మోసుకొని పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయం చేరుకొని అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. పంచ జ్యోతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో



పాల్గొని పూజలు నిర్వహించారు .దేవగానపల్లి దేవాలయము చుట్టూ భక్తులు , గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అర్చకులు శ్రీ చౌడేశ్వరి దేవికి మహా మంగళహారతి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

## బాలుడి కిడ్నాప్ కేసులో నిందితుడికి ఉరి శిక్ష

**పోలీస్, ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించిన సీపీ సజ్జనార్**

**హైదరాబాద్ :** సనత్నగర్ బాలుడి దారుణ హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష పడేలా పకడ్బందీగా ఆధారాలు సేకరించి, కోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన పోలీస్, ప్రాసిక్యూషన్ బృందాన్ని నగర పోలీసు కమిషనర్ వి సి సజ్జనార్ సన్మానించారు. ఈ శిక్ష ఖరారులో కీలక పాత్ర పోషించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.వి. రామకృష్ణారావు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ముత్తు యాదవ్, సనత్ నగర్ ఎస్హెచ్ఓ అశోక్, ఎస్ఐ అబ్దుల్ హయ్యూమ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ శేఖర్లను అభినందించారు. నేరస్థులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఈ ఉరిశిక్ష తీర్పు మరోసారి నిరూపించింది. ఇలాంటి పాశవిక చర్యలకు పాల్పడే వారికి ఈ తీర్పు ఒక బలమైన హెచ్చరిక. 'ఇన్వెస్టిగేషన్ మానిటరింగ్ సెల్' ద్వారా ప్రతి కేసును పర్యవేక్షిస్తూ బాధితులకు అండగా ఉంటామని అయన అన్నారు. 2023 ఏప్రిల్లో జరిగిన ఈ ఘాతుకం సమాజం తలదించుకునేలా చేసింది. కేవలం ?1 లక్ష అప్పు తిరిగి చెల్లించలేదనే కోపంతో, నిందితుడు ఇమ్రాన్ అలీ ఖాన్ 8 ఏళ్ల బాలుడిని కిడ్నాప్ చేశాడు. తన నివాసంలోనే ఆ పసివాడిని అత్యంత క్రూరంగా గొంతు నులిమి చంపేశాడు. నేరం చేసిన అనంతరం, నిందితుడు తన స్నేహితుడు రఫీక్ సాయంతో మృతదేహాన్ని ఒక బకెట్లో కుక్కి, సాక్ష్యాధారాలు దొరకకుండా సమీపంలోని నాలాలో పడేశాడు. ప్రధాన నిందితుడు ఇమ్రాన్ అలీ ఖాన్ కు ఉరి శిక్షతో పాటు రూ. 10,000 జరిమానా విధించింది. అలాగే కిడ్నాప్ కింద యావజ్జీవ శిక్ష, సాక్ష్యాధారాల ధ్వంసం కేసులో మరో 7 ఏళ్ల కఠిన కారాగార శిక్షను ఖరారు చేసింది. రెండో నిందితుడైన మహమ్మద్ రఫీక్కు సాక్ష్యాధారాలు ధ్వంసం చేసినందుకు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన వివిధ సమస్యలను వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు సమావేశంలో ప్రస్తావించారు. ఉద్యోగులకు సంబంధించి పి.ఆర్.సి నివేదిక, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, సర్వీస్ అంశాలు, ఉద్యోగుల బదిలీలు, 317 జి ఒ బదిలీలు, ఇతర అంశాలను సమావేశంలో చర్చించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా డిజిటల్ హెల్త్ కార్డులను లాంఛనంగా ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సమావేశంలో ప్రస్తావించిన ఆర్థికేతర అంశాలను వీలైనంత మేరకు పరిష్కరించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. పి.ఆర్.సికి సంబంధించి వీలైనంత త్వరలో తెప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నామని, ఆ దిశలో కమిషన్ కూడా తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలలో, డైరెక్టరేట్ స్థాయిల్లో కూడా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ లను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఆధునీక టెక్నాలజీని వినియోగించుకొని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని వివిధ సంఘాల నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ మహేశ్ దత్ ఎక్కా, సవ్యసాచిఘోష్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీ యా, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తు, టిఎన్ జిఒ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టిజిఒ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## ధాన్యం తరలింపు, అన్ లోడింగ్ వేగవంతం చేయాలి

**రాజన్న సిరిసిల్ల :** కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించడం, మిల్లుల్లో ఉన్న వాహనాలు అన్ లోడింగ్ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలోని రాజరాజేశ్వర రైస్ మిల్, రహీంఖాన్ పేట గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం, పొత్తూరు, బోయినపల్లి మండలం మాన్వాడ, కొదురుపాక, ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, రైస్ మిల్లుల యజమానులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించి తూకం వేసిన బస్తాలను వాహనాల ద్వారా మిల్లులకు వేగవంతంగా తరలించాలని, సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకుని సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. అందుబాటులో నిరుపయోగంగా ఉన్న గోదాములు వినియోగంలోకి తీసుకువచ్చి ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మిల్లుల్లో హమాలీల సంఖ్య పెంచుకుని వాహనాల్లోని ధాన్యం బస్తాలను వేగంగా అన్ లోడింగ్ చేయాలని సూచించారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం లక్కీడ్రా

**సిద్దిపేట :** బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం ప్రక్రియ లో చేరే విద్యార్థులకు సంబంధించి లక్కీ డ్రా ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి నేతృత్వంలో జరిగింది. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఎస్టీ విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్ లలో 3 వ తరగతిలో మొత్తం 5 సీట్లు ఉండగా 3 మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని వారికి నేరుగా సర్టిఫికెట్ వెరిఫై చేసి 3 తరగతిలో అడ్మిషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.5వ తరగతిలో మొత్తం 3 సీట్లు ఉండగా 5 దరఖాస్తు చేసుకోగా వీరికి లక్కీ డ్రా ద్వారా 3 గురిలో ఒక బాలిక ఇద్దరు బాలురనీ ఎంపిక చేశారు. ఒకరిని రిజర్వ్ లో ఎంపిక చేశారు. ఇందులో ఎంపికైన ఎస్టీ విద్యార్థులకు సర్టిఫికెట వెరిఫై చేసి సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామంలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఆయా తరగతులలో విద్యను అభ్యసిస్తారని తెలిపారు.

# సీమ నేలలో... దేశ రక్షణ జెట్‌లు...!!

-మొదటిపేజీ తరువాయి

తయారు అవుతాయని అన్నారు.

హెచ్ఎఫ్ఎసీఎల్ రూ.1294 కోట్ల వ్యయంతో ఎలక్ట్రికల్ ఫ్యూజ్ లు తయారు చేస్తుంది. 8 డ్రోన్ కంపెనీలు ఓ డ్రోన్ సిటీని ఏర్పాటు చేస్తున్నాయి. మేక్ ఇన్ ఇండియాను బలోపేతం చేసేలా ఈ ప్రాజెక్టులు రాబోతున్నాయని తెలిపారు. ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ లాంటి త్రివిధ దళాలకు అవసరమైన ఆయుధాలు, టెక్నాలజీని ఆంధ్రప్రదేశ్ నుంచి తయారు చేయబోతున్నామని ప్రజల హర్షధ్వానాలమధ్య ప్రకటించారు. గడచిన 10 ఏళ్ల నుంచి తీసుకున్న చర్యలతో పరిస్థితి మారింది. ఇవాళ రూ. 1.54 లక్షల కోట్ల విలువైన ఆయుధ ఉత్పత్తి జరుగుతోంది. మరికొన్ని రోజుల్లో ఇది రూ.1.75 లక్షల కోట్ల ఉత్పత్తికి చేరుతామని ప్రకటించారు. అదేవిధంగా ఇవాళ రూ.40 వేల కోట్ల ఎగుమతులు చేయగలుగుతున్నామని ఇది మనదేశానికి గర్వకారణమని తెలిపారు.అమ్కా ప్రాజెక్టు నుంచి తయారయ్యే మొదటి విమానం ఇక్కడి నుంచే ఎగురుతుంది.

డ్రోన్ సిటీ ద్వారా ప్రపంచంలోని ప్రతీ మూలకూ మన డ్రోన్లు వెళ్లాలి. ఈ ప్రాజెక్టులతో పాటు స్కూళ్లు, ఆస్పత్రులు, రహదారులు లాంటి మౌలిక సదుపాయాలతో పాటు టౌన్ షిప్ లతో సమగ్ర ప్రాంతీయ అభివృద్ధి జరిగిందన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పుట్టపర్తిలో అడ్వాన్స్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు రావటం ఎంతో కీలకం.

దేశం గర్వించే వ్యూహాత్మకమైన రక్షణ కేంద్రంగానూ పుట్టపర్తి మారుతుంది.

ఏ ఎం సి ఏ. లాంటి ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ధన్యవాదాలు.రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో 7500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాజెక్టు వస్తుంది.ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్ తో పాటు ఫ్లైట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి మారుతుంది.

భారత్ ఫోర్జ్, హెచ్ఎఫ్ సీఎల్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీలకు శంకుస్థాపన చేశాం.ఇటీవల యుద్ధాల్లో డ్రోన్లే కీలకంగా మారాయి.,ఈ కార్యక్రమంలో కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ,స్థానిక ఎమ్మెల్యే సింధురారెడ్డి, పార్లమెంట్ సభ్యులు బి. కె.పార్థసారథి, జిల్లా కలెక్టర్ ఆనంద్,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు.ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మంత్రులు సవిత, పయ్యావుల కేశవ్ , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.























